క్లుప్తంగా

నేడు 3 గ్రామాల్లో బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ

మునగపాక: మండలంలోని చెర్లోపాలెం, మడ కపాలెం, రామగిరి గ్రామాల్లో బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమం సోమవారం నిర్వహించనున్నట్టు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8.30 నుంచి 10.30 గంటల వరకు జరిగే కార్య క్రమానికి పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ హాజరు కానున్నారని పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు రచ్చబండ కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

గూడుపమ్మ ఆలయానికి భక్తుల తాకిడి



గూడుపమ్మను దర్శించుకుంటున్న భక్తులు

నక్కపల్లి: మండలంలో రేబాకలో వనదేవత గూడుపమ్మ తల్లి ఆలయానికి ఆదివారం భక్తుల తాకిడి పెరిగింది. నక్కపల్లి, అడ్డురోడ్డు, ఎస్.రాయవరం, పాయకరావుపేట, ఉపమాక, తుని తదితర ప్రాంతాల నుంచి వందలాది మంది భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శిం చుకుని కానుకలు సమర్పించి మొక్కులు చెల్లిం చుకున్నారు. అమ్మవారిని వైఎస్సార్‌సీపీ సీని యర్ నేత, కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, సర్పంచ్ తళ్ల భార్గవ్, ఉప మాక దేవస్థానం అర్చకులు కృష్ణమాచార్యులు తదితరులు దర్శించుకున్నారు. భక్తులు ఆలయ ప్రాంగణంలో వంటావార్పు చేసి సహపంక్తి భో జనాలు చేసి సాయంత్రం తిరుగు పయనమ య్యారు.

తూర్పు కాపుల సంక్షేమానికి కృషి



సమావేశంలో తూర్పుకాపుల సంక్షేమంపై చర్చిస్తున్న నాయకులు

యలమంచిలి రూరల్: జిల్లాలో తూర్పు కాపుల సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి కృషి చేస్తున్నట్టు జిల్లా తూర్పుకాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడు, న్యాయవాది కరణం శ్రీహరి తెలిపారు. ఆదివారం యలమంచిలిలో ఓ ప్రైవేటు జూనియర్ కళాశాలలో జిల్లా తూర్పు కాపు సంక్షేమ సంఘం సమావేశం జరిగింది. సమావేశంలో జిల్లాలో తూర్పుకాపులు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. అనంతరం 7 నియోజకవర్గాలకు తూర్పుకాపు పరిశీలకులను నియమించారు. అడపా శేషగిరిరావు (పాయకరావుపేట), వెలంశెట్టి శ్రీనివాసరావు(పెందుర్తి), అందే రమణ(యలమంచిలి), నక్కా శివశంకరావు(అనకాపల్లి), సిరిగిశెట్టు నానాజీ(నర్సీపట్నం), అన్నం రమణ(మాడుగుల), పోలిన సూర్య జగ్గారావు(చోడవరం) పరిశీలకులుగా నియమి తులయ్యారు. కార్యక్రమంలో జెర్రిపోతుల వెం కట్రావు, పాలిపిని రాము, పతివాడ గణేష్, రావి రామసత్యం పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

అచ్యుతాపురం: మండలంలోని కొండకర్ల సెక్ష న్‌లో సోమవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్ సరఫ రాను నిలిపివేస్తున్నట్లు ఏపీఈపీడీసీఎల్ అనకాప ల్లి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే రాజశేఖర్ తెలిపారు. కొండకర్ల సెక్షన్ పరిధిలోని పెదపాడు, తిమ్మరాజుపేట, హరిపాలెం, ఖాజీపాలెం, జగ్గన్నపేట గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉన్నందున వినియో గదారులు సహకరించాలని కోరారు.

బియ్యం బస్తాలు, తువ్వాళ్ల పంపిణీ



మహిళలకు రైస్ బ్యాగ్‌లు, తువ్వాళ్లు పంపిణీ చేస్తున్న పార్టీ నాయకులు

అనకాపల్లి టౌన్: వైఎస్సార్ సీపీ నియోజక వర్గ సమన్వయ కర్త మలసాల భరత్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా పట్టణంలోని 82వ వార్డు లెప్రసీ కాలనీలో ఆదివారం బియ్యం బస్తాలు, తువ్వాళ్లు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి మలసాల కుమార్ రాజా పాల్గొన్నారు. అంతకుముందు బర్త్‌డే కేక్‌ను కట్ చేసి పంచి పెట్టారు. పార్టీ పట్టణ అధ్య క్షుడు మందపాటి జానకీరామరాజు ఆధ్వర్యం లో జరిగిన కార్యక్రమంలో 82వ వార్డు కార్పొ రేటర్ మందపాటి సునీత, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు జాజుల రమేష్, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు కద్మిశెట్టి సతీష్, బూత్ కమిటీ నియోజకవర్గ అధ్యక్షుడు గైపూరి రాజు, 80వ వార్డు ఇన్‌చార్జ్ కె.ఎం. నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

శిథిల భవనాల్లో హాస్టళ్లు

- కూలే స్థితిలో భవనాలు
- బిక్కుబిక్కుమంటూ గడుపుతున్న విద్యార్థులు
- కనీస సదుపాయాలు కరువు
- పట్టించుకోని కూటమి పాలకులు



పక్కన పెట్టేసిన ఐరన్ మంచాలు



గొడిచర్లలో శిథిలావస్థకు చేరుకున్న బీసీ హాస్టల్

నక్కపల్లి: కూటమి ప్రభుత్వం సంక్షేమ వసతి గృహా లపై శతకన్ను వేసింది. వీటి ఆలనాపాలనా పట్టిం చుకోకపోవడంతో విద్యార్థులు కనీస వసతులకు నోచుకోక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పైగా ఇవి శిథిలావస్థకు చేరుకుని కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. గత్యంతరం లేక వాటిలో తలదాచుకుం టూ బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. నక్కపల్లి మండలం గొడిచర్ల, నక్కపల్లిలో వెనుకబ డిన విద్యార్థుల కోసం వసతి గృహాలున్నాయి. నక్క పల్లిలో 70 మంది, గొడిచర్లలో 55 మంది విద్యా ర్థులు ఉన్నారు. వీరంతా వసతి గృహాల్లో ఉంటూ సమీప పాఠశాలల్లో ఒకటి నుంచి పదో తరగతి వరకు విద్యనభ్యసిస్తున్నారు. ప్రస్తుతం వసతి గృ హాలన్ని శిథిలావస్థకు చేరుకున్నాయి.

రాత్రిపూట ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని రావాల్సిందే..

గొడిచర్లలో నిర్మించిన వసతి గృహం పట్టుమని పదిహేనేళ్లు పూర్తి కాలేదు. భవనాలు పూర్తిగా పాడయి కూలడానికి సిద్ధంగా ఉంది. విద్యార్థుల కోసం నిర్మించిన మరుగుదొడ్లు పూర్తిగా పాడవడం తో ఇటీవల కోర్టులు అక్షింతలు వేయడంతో రిపేరు చేయించారు. ఇక్కడ వసతి గృహాన్ని పొలాల మధ్యలో నిర్మించారు. చుట్టూ రక్షణగా ప్రహరీ లేదు. వసతిగృహ ప్రాంగణమంతా పచ్చిక బయ లుగా ఉంది. పక్కనే కొండ గెడ్డ ఉంది. దీంతో రాత్రిపూట బయటకు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని రావాల్సిందే. విషసర్పాలు సంచరిస్తా యనే భయాందోళనలు విద్యార్థులు వ్యక్తం చేస్తు న్నారు. స్లాబ్‌పై భాగం పెచ్చులు రాలిపడుతు న్నాయి. భవనాలు ఎప్పుడు కూలతాయో తెలియక బిక్కు బిక్కుమంటూ గడపాల్సి వస్తోంది. గదుల్లో సరైన విద్యుత్ సదుపాయాలు లేవు. ఫ్యాన్లు సరిగ్గా తిరగడం లేదు. విద్యార్థులు నేలపైనే నిద్రించాలి. మంచాలు మూలన పడేశారు. మంచాలపై వేసే ప్లైవుడ్ పాడవడంతో వాటిని ఉపయోగించడం లేదని విద్యార్థులు చెబుతున్నారు. మరుగుదొడ్లకు పక్కనే నిర్మించిన సెప్టిక్ ట్యాంకు నుంచి తీవ్రమైన దుర్గంధం వెదజల్లుతోందని, ఈ దుర్వాసన భరిం చలేకున్నామని విద్యార్థులు వాపోతున్నారు. ఆర్వో ప్లాంట్ లేకపోవడంతో తాగు నీటిని బయట నుంచి డబ్బాల్లో తీసుకు వస్తున్నారు.



దుర్గంధం వెదజల్లుతున్న సెప్టిక్ ట్యాంకు

బీసీ వసతి గృహం పరిస్థితి అంతే...

నక్కపల్లి ఎస్సీ కాలనీలో బీసీ వసతి గృహం పరిస్థితి అంతే. ఇక్కడ కూడా భవనాలు శిథిలావస్థకు చేరు కున్నాయి. మరుగుదొడ్లు రిపేర్లు చేయిస్తున్నారు. ఇక్కడ 55 మంది బీసీ, ఎస్సీ విద్యార్థులున్నారు. ఈ భవనాలు కూలడానికి సిద్ధంగా ఉన్నాయి. వసతి గృహ ఆవరణ పచ్చిక బయలు మాదిరిగానే ఉంది. ఇక్కడా విద్యార్థులు వసతి సమస్యలతోనే ఇబ్బంది పడుతున్నారు.

నేలపైనే పడుకుంటున్నాం

హాస్టల్లో భోజనం బాగానే పెడుతున్నారు. గదుల్లో నేలపైనే పడుకోవాల్సి వస్తోంది. మంచాలు ఉన్న ప్పటికీ రిపేరుకు రావడం వల్ల పక్కన పెట్టేసారు. మరుగుదొడ్లు ఈ మధ్యనే మరమ్మతులు చేయిస్తు న్నారు. కొన్ని గదుల్లో ఫ్యాన్లు తిరగడం లేదు. తాగేం దుకు నీళ్లు బయట నుంచి తెప్పిస్తున్నారు. అన్ని బాగానే ఉన్నప్పటికీ భవనాలు మాత్రం ఎప్పుడు కూలిపోతాయోన్న భయం ఉంది. స్లాబ్‌పై భాగం పూర్తిగా పాడయింది. – సురేష్, విద్యార్థి, గొడిచర్ల

ఉన్నతాధికారులకు నివేదించాం

వసతి గృహం శిథిలావస్థకు చేరుకున్న విషయం వాస్తవమే. ఇటీవలే ఇన్‌చార్జి వార్డెన్‌గా బాధ్యతలు తీసుకున్నా. మరుదొడ్డి మరమ్మతులు చేయిస్తు న్నాం. రిపేర్లకు వచ్చిన ఫ్యాన్లు బాగుచేయిస్తున్నాం. భవనాలు శిథిలావస్థకు చేరిన విషయం ఉన్నతాధి కారులకు నివేదిక సమర్పించాం. నాడు నేడు నిధులు మంజూరు చేస్తే రిపేరు చేసే అవకాశం ఉం టుంది.

– గోపి, ఇన్‌చార్జ్ వార్డెన్

సుందరరావుకు 'మదర్ థెరిసా' పురస్కారం



సుందరరావును సత్కరిస్తున్న సొసైటీ ప్రతినిధులు

పాయకరావుపేట: స్థానిక వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మాజీ మెంబర్ దోమాడ సుందరరావుకు మదర్ థెరిసా పురస్కారం లభించింది. తూర్పుగోదావరి జిల్లా రావులపాలెంలో మదర్ థెరిసా ఎడ్యుకేషనల్ సొసైటీ వార్షికోత్సవం ఆదివారం జరిగింది. సొసైటీ వ్యవస్థాపకుడు డాక్టర్ దిడ్ల కిషోర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉభయ గోదావరి, ఉమ్మడి విశాఖ జిల్లాల్లో వివిధ రంగాల్లో సేవలం దిస్తున్న వారిని ఎంపిక చేసి ఈ పురస్కారాన్ని అం దజేశారు. రాజకీయ, ఆధ్యాత్మిక రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్నందుకుగాను తనను ఎంపిక చేసి పురస్కారాన్ని అందజేసినట్లు ఈ సందర్భంగా సుం దరరావు తెలిపారు. సొసైటీ ప్రతినిధులు సుందర రావు దంపతులను దుశ్శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈయన గత ఏడాది మాజీ ప్రధాని పీవీ నరసింహారావు పురస్కారానికి ఎంపిక య్యారు. ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి, మేడపాటి శ్రీనివాసరెడ్డి, గుడివాడ సీఐ రమణమ్మ, యోగా గురువు సత్తిరెడ్డి, నాగమోహన్‌రెడ్డి, ఫ్రాంక్విన్ టెక్నా లజీస్ సీఈవో శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన శ్రీకృష్ణాష్టమి వేడుకలు



శ్రీకృష్ణుని విగ్రహాన్ని దర్శించుకుంటున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్



అన్న సమారాధనను ప్రారంభిస్తున్న ప్రసాద్, డాక్టర్ సూర్యనారాయణ

- భారీ అన్న సమారాధన

మునగపాక: స్థానిక బీసీ కాలనీలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా ముగిశాయి. శ్రీకృష్ణ యూత్ ఆధ్వర్యంలో కాలనీలో స్వామివారికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి శ్రీకృష్ణున్ని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్,డాక్టర్ బద్దెం సూర్యనారాయణ, మాజీ జెడ్పీటీసీ మళ్ల సంజీవరావు, పీఏసీఎస్ మాజీ పర్సన్ ఇన్‌చార్జి కోనపల్లి రామ్మోహనరావు, వైఎస్సార్‌సీపీ నేత ఆడారి కాశీబాబు తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కాలనీ యువ కులు ఏర్పాటు చేసిన అన్న సమారాధనను ప్రసాద్, సూర్యనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమా నికి ఇతర ప్రాంతాల నుంచి ప్రజలు భారీగా తరలి వచ్చారు.

మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ



మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న యువకులు

ఎస్.రాయవరం: గోకులపాడులో యువకులు ఇం టింటికి వెళ్లి 800 మట్టి వినాయక ప్రతిమలను ఆది వారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మత్తి కార్తీక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మట్టి గణపతు లనే పూజించాలని కోరారు. మట్టి గణపతిని పూజించడం వల్ల కాలుష్యాన్ని నివారించవచ్చని సూచించారు. కార్యక్రమంలో యువకులు గొర్ల సురేష్, కలిగట్ల నారాయణమ్మ, పిల్లి నగేష్, ప్రగడ ప్రసాద్, తోట శ్రీనువాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల నిర్మాణాలకు విరాళాలు



మునగపాక వెంకన్న ఆలయ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న సన్యాసిరావు



తోటాడ-గవర్ల అనకాపల్లిలో మరిడిమాంబ ఆలయానికి విరాళం అందజేస్తున్న శేషు, జగదీష్

మునగపాక: మండలంలోని పలు దేవాలయాల నిర్మాణాలకు భక్తులు తమవంతు విరాళాలు అంద జేస్తున్నారు. ఇందులో భాగంగా మునగపాక బైపాస్ రోడ్డులో నిర్మిస్తున్న కలియుగ దైవం వెం కన్న ఆలయానికి ఇదే ప్రాంతానికి చెందిన ఆడారి అప్పారావు కుమారుడు సన్యాసిరావు ఆదివారం రూ.10,116 విరాళంగా అందజేశారు. తోటాడ-గ వర్ల అనకాపల్లి గ్రామాల పరిధిలోని మరిడిమాంబ ఆలయ నిర్మాణానికి తోటాడ ఎంపీటీసీ కాండ్రేగుల వెంకటలక్ష్మి కుమారులు శేషు, జగదీష్ రూ.20,116 విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చవితి మండపాలకు అనుమతి తప్పనిసరి



అప్పన్న, సీఐ, పాయకరావుపేట

పాయకరావుపేట: ఈ నెల 27న ప్రారం భం కానున్న గణేష్ మండపాల ఏర్పా టుకు ఆన్‌లైన్లో అనుమతులు తప్పనిస రిగా తీసుకోవాలని సీఐ జి.అప్పన్న తెలిపారు. గణేష్ నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా బహిరంగ స్థలాల్లో మండపాల నిర్వహణకు ముం దుగా ఆన్‌లైన్‌లో అనుమతులు తీసుకో వాలన్నారు. ఏ విధమైన రుసుం లేకుం డా అనుమతులు మంజూరు చేస్తామ న్నారు. ఉత్సవాల్లో మండపాల వద్ద నిర్వ హించే స్టేజ్, మైక్ లైటింగ్ అనుమతులు పోలీసు శాఖ జారీ చేసిన నిబంధనలకు లోబడి ఉండాలన్నారు. గణేష్ ఉత్సవ్ డాట్ నెట్ వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకోవాలన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

- మున్సిపల్ కమిషనర్ ప్రసాదరాజు



యోగా శిక్షకుడు రాము దంపతులను సత్కరిస్తున్న కమిషనర్, ప్రముఖులు

యలమంచిలి రూరల్: ప్రతి ఒక్కరి జీవితంలో యోగా భాగం కావాలని, రోజూ అరగంట పాటు యోగా సాధన చేయడం ద్వారా మానసిక ప్రశాం తత, శారీరక దారుఢ్యం పెంపొందుతాయని మున్సిపల్ కమిషనర్ బీజేఎస్ ప్రసాదరాజు అభి ప్రాయపడ్డారు. ఆదివారం స్థానిక కల్యాణ మండ పంలో యోగా శిక్షణలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పట్టణానికి చెందిన యోగా శిక్షకుడు మళ్ల రాము దంపతులను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఉరు కుల పరుగుల జీవనశైలితో నిత్యం అనారోగ్యం పాలవుతున్న ప్రజలకు యోగా సాధన వరం లాం టిదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అర్రెపు గుప్తా, ఎంపీడీవో కొండలరావు, ఊటకూటి రమేష్, కొఠారి శ్రీను, విశ్వహిందూ పరిషత్ మం డల అధ్యక్షుడు కట్టా సత్యనారాయణ, కొనగళ్ల రామలింగం, ఊక సత్యారావు, గోపిశెట్టి మౌలా రాజు, ఆడారి పూరీ జగన్నాథం, పడమటి శ్రీనివాస రావు, సుబ్బారెడ్డి బీవీ ప్రసాద్, ఆనంద్, కర్రి సత్య నారాయణ, ఉద్యోగులు, వ్యాపారులు పాల్గొ న్నారు.

ఆగమేఘాలపై కదిలిన యంత్రాంగం



రైతులకు యూరియా అందజేస్తున్న పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి నూక నరసింగరావు



యూరియా కోసం మునగపాక పీఏసీఎస్ వద్ద రైతులు

- కలెక్టర్ ఆదేశాలతో యూరియా పంపిణీ

సాక్షి ఎఫెక్ట్..

మునగపాక: కొద్ది రోజులుగా యూరియా అం దుబాటులో లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. ఖరీఫ్ సీజన్‌కు అవసరం మేర యూరి యా రాకపోవడంతో కార్యాలయాల చుట్టూ తిర గాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో 'యూరియా కోసం హైరానా' శీర్షికతో సాక్షి దినపత్రికలో ఆదివారం ప్రచురితమైన కథనానికి కలెక్టర్ విజయకృష్ణన్ స్పం దించారు. ఆదివారం సెలవు రోజు అయినప్పటికీ యుద్ధ ప్రాతిపదికన యూరియాను పంపిణీ చేయిం చారు. 12 టన్నుల మేర యూరి యాను అందుబాటులోకి రప్పిం చి రైతులకు అందించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి విల్లూరి నూక నరసింగ రావు మాట్లాడుతూ సీజన్‌లో రైతులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు కలెక్టర్ ఆదేశాల మేరకు ఎరువులు అందజేస్తున్నామన్నారు. యూరియా పంపిణీ చేస్తున్నారన్న సమాచారం తెలుసుకున్న రైతులు సంబంధిత పీఏసీఎస్‌కు చేరుకొని కొను గోలు చేసేందుకు పోటీపడ్డారు.

దగాకోరు కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

- ప్రభుత్వ మోసాలను ఇంటింటికీ తీసుకువెళ్లాలి
- మహానేత రాజన్న ఆశయాలు జగన్‌తోనే సాధ్యం
- బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీలో వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ధర్మశ్రీ



ఒంపోలుపేటలో మాట్లాడుతున్న నియోజకవర్గ సమన్వయకర్త ధర్మశ్రీ, పక్కన రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్



తిమ్మరాజుపేటలో మాట్లాడుతున్న ధర్మశ్రీ

మునగపాక: 'మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి పాలన నేటికీ ప్రజల్లో చెక్కు చెదరలేదు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందేవి. నేడు అటువంటి పరిస్థి తులు కనిపించడం లేదు.' అని వైఎస్సార్‌సీపీ యల మంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ విమర్శించారు. బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీలో భాగంగా మండలంలోని ఒంపోలు, అరబుపాలెం, తిమ్మరాజుపేట గ్రామాల్లో ఆది వారం రాత్రి రచ్చబండ కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని కల హామీలను విస్మరించిన కూటమి ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలంతా తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. మోసపూరిత హామీ లతో గద్దెనెక్కిన కూటమి పాలన పట్ల ప్రజలు విసుపోతున్నారన్నారు. రాజన్న పాలన జగన న్నతోనే సాధ్యమవుతుందన్నారు. ఎన్నికల హామీ లను విస్మరించిన కూటమి ప్రభుత్వం పట్ల ప్రజల్లో అసహనం మొదలైందన్నారు. కేవలం బూటకపు హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చాక వాటిని మరిచిపోవడం కూటమి ప్రభుత్వానికే దక్కుతుం దన్నారు. గతంలో మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేవన్నారు. నేడు సంక్షేమ పథకాల్లో కోత విధిస్తున్నారన్నారు. సీజన్‌లో యూరియాను అందుబాటులోకి తీసుకురావడంలో విఫలమైంద న్నారు. దీపం పథకం ధూపంగా మారిందన్నారు. అన్నదాత సుఖీభవ కొందరికే అమలవుతుంద న్నారు. తల్లికి వందనంలో పెద్ద ఎత్తున కోత విధిం చారన్నారు. పదవి కోసం సొంత మామకే వెన్ను పోటు పొడిచిన ఘనత చంద్రబాబుదేనన్నారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలతో అధికారం లోకి వచ్చిన కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పే రోజులు ఆసన్నమయ్యాయన్నారు. పార్టీ బలోపేతం కోసం ఇటువంటి రచ్చబండ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. పార్టీలో కష్ట పడి పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుం దన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పెంట కోట స్వామి సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ మం డల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు, ఎస్సీ సెల్ విభాగం జిల్లా అధ్యక్షుడు పిల్లి అప్పారావు, సర్పంచ్‌లు బొడ్డేడ శ్రీనివాసరావు, భీమిశెట్టి మంగ లక్ష్మి కృష్ణారావు, ఎంపీటీసీలు శరగడం అప్పలనర సమ్మ, బొడ్డేడ బుజ్జి, మళ్ల కాశీ సురేష్, ఇల్లా నాగేశ్వ రరావు, మద్దాల వీరునాయుడు, మాజీ సర్పంచ్‌లు శరగడం జగన్నాథరావు, లంబా అప్పారావు, బొ ద్దపు శ్రీరామమూర్తి, దొడ్డి చిన్న, పార్టీ నేతలు నరాలశెట్టి సూర్యనారాయణ, ద్వారం జానకీరామ్, రామకృష్ణ, వెంకటప్పారావు, నరాలశెట్టి తాతా రావు, కాండ్రేగుల జగన్, ముచ్చకర్ల సత్యనారా యణ, బొడ్డేడ బుజ్జి, జేసీబీ వెంకట్, తుట్టా వెంకట ప్పారావు తదితరులు పాల్గొన్నారు.



ఒంపోలు కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు

చైర్మన్‌గా రాము నియామకం



పెదపూడి రాము

అచ్యుతాపురం: జిల్లా కాంగ్రెస్ పార్టీ అసంఘ టిత కార్మిక, ఉద్యో గుల సంఘం చైర్మన్‌గా యలమంచిలికి చెం దిన పెదపూడి రాము నియమితులయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మీనాల సుబ్బన్నకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలోని కార్మికులు, ఉద్యోగుల సమస్యలపై పోరాటం చేస్తానని ఈ సం దర్భంగా తెలిపారు.

చేపల మార్కెట్‌కు సదుపాయాలు కల్పించాలి



చేపల విక్రయం వద్ద సదుపాయాలు కల్పించాలని కోరుతున్న మహిళలు

ఎస్.రాయవరం: చెట్టు కింద చేపల మార్కెట్‌కు సదు పాయాలు కల్పించాలని జాతీయ మత్స్యకార సం ఘం రాష్ట్ర అధ్యక్షుడు మోసా అప్పలరాజు డిమాండ్ చేశారు. తిమ్మాపురం పంచాయతీలో చెట్టు కింద చేపల మార్కెట్ నిర్వహిస్తున్న మత్స్యకార మహిళలతో కలిసి ఆయన మాట్లాడారు. దశాబ్దాలుగా అడ్డురోడ్డు వాణిజ్య కేంద్రానికి ఆనుకుని తిమ్మాపురం, పెద గుమ్ములూరు పంచాయతీ పరిధిలో రేవుపోలవరం, బంగారమ్మపాలెం గ్రామాల మత్స్యకారులు ఇక్కడ చెట్టు కింద చేపలు అమ్ముకుని జీవనం సాగిస్తున్నార న్నారు. వ్యాపార కేంద్రంగా అభివృద్ధి చెందుతున్నా ఈ ప్రాంతంలో మత్స్యకార మహిళల నుంచి ఆశీలు వసూళ్లు చేస్తున్నప్పటికీ నీడ, మరుగుదొడ్లు, తాగునీరు వంటి సదుపాయాలు కల్పించలేదని విమర్శించారు. ఎన్నికల ముందు నాయకులు వచ్చి మత్స్యకారులకు అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని ఉచిత హామీలు ఇచ్చి వెళ్తున్నారే తప్ప పట్టించుకున్న నాథుడు లేరని వాపోతున్నారు.

ఉత్తమ చిత్రాలను ఆదరించాలి



మాట్లాడుతున్న అనకాపల్లి ఫిలిం సొసైటీ వ్యవస్థాపక కార్యదర్శి తమ్మన సుబ్బారావు

అనకాపల్లి టౌన్: ఉత్తమ చిత్రాలను ప్రేక్షకులు ఆదరించించాలని అనకా పల్లి ఫిలింసొసైటీ వ్యవ స్థాపక కార్యదర్శి తమ్మన సుబ్బారావు అన్నారు. స్థానిక ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఫిలిం సొసైటీ కార్యవర్గ సమా వేశంలో ఆయన మాట్లా డారు. ఈ సొసైటీ ద్వారా 2009 నుంచి 2019 పదేళ్ల పాటు పలు జాతీయ, అం తర్జాతీయ చిత్రాలను ప్రజలకు అందించామన్నారు. ఫిలింసొసైటీ కార్యదర్శి పి.ఎస్. అజయ్ కుమార్ మాట్లాడుతూ ఆంగ్ల ఉపాధ్యాయునిగా వందలాది మం ది విద్యార్థులను తీర్చిదిద్దిన కమాలకర్ మాస్టార్ మృతి చెంది ఐదేళ్లు కావస్తోంద ని, ఆయన సొసైటీకి విశేష సేవలందించారని చెప్పారు. ఆయన చేసిన సేవలకు గుర్తుగా ఈ నెల 31న 35 చిన్న కథ కాదు చిత్రాన్ని ప్రదర్శిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.